
అడల్ట్స్ ఓన్లీ! A

# ఒకరికి ఒక్కరే

లక్ష్మీనరేన్

''ఇద్దరమ్మాయిలు అంజు థియేటర్ దగ్గర వెయిట్ చేస్తుంటారు. నీ కారు నెంబరు చూసి వాళ్లే వస్తారు. వాళ్లిద్దర్నీ మన గెస్ట్‌హౌస్‌కి తీసుకుని వెళ్లు. దారిలో ఏదైనా హోటల్‌లో వాళ్లకి కావాల్సినవి పెట్టించు. నేనూ, పెద బాబూ ఒక గంటలో అక్కడికి వస్తాం'' ఆర్డర్ చేశాడు శీనుబాబు.



కారు తెచ్చి అన్నట్టుగానే వాళ్ళిదర్నీ ఎక్కించుకుని ప్రియా హోటల్‌కి తీసుకువెళ్లాను. మీకు కావాల్సినవి తినండని చెప్పి వాళ్లని ఫ్యామిలీ సెక్షన్‌కి పంపించి నేను బైట కూర్చున్నాను. అమ్మాయిలిద్దరికీ పాతికేళ్ల వయసుంటుంది. అందం కన్నా వయసు, షోకులు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి వాళ్లలో. చూడగానే గుర్తుపట్టొచ్చు అన్నట్టున్నారు చవకబారు మేకప్‌తో. అయితే తమ డ్యూటీ తాము చేసుకునే ఉద్యోగస్తుల్లా నిబ్బరంగా ఉన్నారు.

నేను కాఫీ తాగి వాళ్ల బిల్లు కూడా చెల్లించి కారులో వాళ్లనెక్కించుకుని గెస్ట్‌హౌస్‌కి దారితీసాను. ఒకచోట కారాపి నాలుగు ఫ్రూటీలు, నాలుగు బిస్కట్ పాకెట్లు తీసుకుని వాళ్లకిచ్చాను. గెస్ట్‌హౌస్ దగ్గర కారాపి గేట్ తీశాను. వాళ్ళిద్దరూ ఛెంగున లేడి పిల్లల్లా లోపలికి గెంతుతూ వెళ్లారు. మొక్కలన్నీ ఒకసారి పరిశీలించారు. కొన్ని పువ్వులు కోసుకుని తలలో పెట్టుకున్నారు. తర్వాత వరండాలో ఉన్న కుర్చీల్లో కూర్చుని కబుర్లలో పడ్డారు.

నేను మెల్లగా కారు పార్క్‌చేసి రోడ్‌మీదికి నడిచాను మావాళ్ల రాకకోసం ఎదురుచూస్తూ. శీనుబాబుకీ, పెద బాబుకీ అమ్మాయిల పిచ్చి. చచ్చి పుచ్చినంత ఆస్తిపరులు. బట్టల బిజినెస్‌లున్నాయి. అవి చూడడానికి మనుషులు కూడా ఉన్నారు. వీళ్లు అప్పుడప్పుడూ పోయి అజమాయిషీ చేస్తే చాలు. నెలకొకసారి ఓ జంట పిట్టల్ని పట్టి ఇలా గెస్ట్‌హౌస్‌లో సరదాగా ఓరోజు గడుపుతారు. ఒకసారి టౌన్ చుట్టుపక్కల ఊర్లకి కూడా అమ్మాయిల్ని తీసుకుపోతుంటాం. అక్కడ రూమ్‌లు బుక్‌చేసి వాళ్ల తిండీ గిండీ చూడడం నాపని.

ఇదిగాక బిజినెస్ పనులమీద విజయవాడ, వైజాగ్ లాంటిచోట్లకి కూడా పోవడానికి నాలాంటి డ్రైవర్ అవసరం వాళ్లకి వుంది. అమ్మాయిల వేట తప్పితే శీనుబాబు దేవుడనవచ్చు. నాకు నెలకు మంచి జీతం ఇవ్వడంతోబాటు నాకే అవసరం వచ్చినా ఆదుకుంటూ

ఉంటాడు. నన్ను స్నేహితుడిగా అభిమానిస్తాడు.

నాకు ఎప్పటినుండో శీనుబాబుతో ఈ ఆడపిల్లల విషయమై మాట్లాడా లనీ, ఈ పని మానిపించాలనీ ఒక కోరిక. అవకాశం దొరకక మాస్తున్నాను. అడిగినా ఏమీ అనుకోడని నాకు నమ్మకం. శీనుబాబు స్నేహశీలి. సరదా మనిషి కూడా!

దూరం నుంచి ఎవ్వరూ రావడంలేదు. బహుశా పెదబాబు దొరకలేదే మో! ఈమధ్య ఆయన చాలా బిజీగా ఉంటున్నాడు. అలా నడుస్తూ అక్కడ పడున్న మైలురాయిపై కూర్చున్నాను. వెంటనే ఇంట్లో ఉన్న భార్య వేణి గుర్తొచ్చింది. మనసుకు చల్లని గాలి తగిలినట్లై సేదతీరింది. చక్కని చుక్క నావేణి. 'ఏం డ్రైవరుద్యోగమో ఎప్పుడెక్కడ ఉంటారో తెలీదు' అని విసుక్కుంటూ ఉంటుంది.

ఈ డ్రైవరు ఉద్యోగం వల్లనే మనం సుఖంగా బ్రతుకుతున్నాం. లేకపోతే నా టెన్త్‌క్లాస్ చదువుకేం ఉద్యోగం దొరుకుతుంది కూలిపని తప్ప అంటాడు తను. చిన్నబుచ్చుకుంటుందామె.

''అసలు నా ఉద్యోగం చూసే మీనాన్న నిన్నిచ్చి పెళ్ళిచేశాడు. లేకపోతే నువ్వు నాకు దొరికేదానివే కాదు'' అంటాడు తను.

''అలా అనకండి. మీరే ఉద్యోగం చేసినా నాకే దొరికేవారు'' అంటుందామె. ''ఎలా?'' అంటే ''ఏమో నాకు తెలీదు. ఎన్ని జన్మలనుంచో మీరే నాభర్త. నేనే మీభార్య'' అంటుంది.

నిజమే! నాకూ అలాగే అనిపిస్తుంది. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా కలిసిపోయాక వీళ్ళుకాకపోతే మరొకళ్ళు దొరికేవాళ్ళు అనిపించదు. 'నీకు నేనే, నాకు నువ్వే' అనిపిస్తుంది.

మొదటి రాత్రి వేణి ఎంత సిగ్గుపడిందనీ! అసలు పాలగ్లాసు తీసుకొని వచ్చి తలుపు దగ్గర్నుంచి మంచం వరకూ ఎంతసేపటికీ రాదే. తను కూడా సిగ్గుపడి పది నిముషాలు అలా చూస్తూ మంచంపై కూర్చున్నాడు. పేరుపెట్టి పిలిచాడు. పలకలేదు. మళ్ళీ మళ్ళీ పిలిచాడు. తల ఎత్తితేనా? ఇంకొంచెం వంచింది.

తెల్లని చీర, తెల్లని జాకెట్టు, మల్లెపూల జడ ముద్దుగా గుమ్మటంలా వుంది. సన్నటి నడుము, మరో అయిదు నిముషాలు చూసి తను దగ్గరికెళ్ళి భుజం మీద చెయ్యివేసి మంచం దగ్గరికి నడిపించుకొని వచ్చాడు. పాల గ్లాసు అందుకుని బల్లపై పెట్టి ఆమెను మంచంపైన కూర్చోబెట్టాడు. ఆమె తల భూమిలోకి కూరుకుపోయింది.

''నీ పేరేంటి వేణీ'' అన్నాను గడ్డం పైకెత్తుతూ. తల పైకి లేచినా కానీ కళ్ళు కిందకి వాలే ఉన్నాయి. ఎర్రని పెదాలమీద చిన్నముద్దు పెట్టాను. లేత మొగ్గలా అల్లల్లాడింది.

ఆ అదిరిపాటు చూసిన తర్వాత తనెలా విజృంభించి ఆమెను ఒడిసిపట్టిందీ, ఆమె నిస్సహాయురాలై సిగ్గుల మొగ్గవుతూ అందాన్ని ఎలా తన స్వంతం చేసిందో తల్చుకుంటే పెళ్ళయ్యి రెండేళ్ళయినా ఒళ్ళంతా గాలిలో తేలిపోతుంది. కళ్ళు మత్తుగా తూగుతాయి. ఆ ఆనందం మళ్ళీ ఇప్పుడే ఈక్షణమే

ప్రపంచవ్యాప్తంగా గర్భనిరోధం కోసం సేఫ్ సెక్స్‌కోసం విస్తృతంగా కండోమ్‌లు వాడకం ఎక్కువయ్యింది. అయితే ఏవి సురక్షితమైన కండోములు అన్న విషయం గురించి జరిగిన పరిశోధనల్లో కాలిఫోర్నియా కుటుంబ ఆరోగ్య కౌన్సిల్ పరిశోధకులు ఏం చెబుతున్నారంటే పోలీ యురేథిన్ కండోములు కంటే లెటెక్స్ (రబ్బర్) కండోములే ఉత్తమమైనవి. 805 మంది జంటల మీద పరిశోధన చేస్తే పోలీ యురేథిన్ కండోములు 5.2శాతం ఫెయిలైతే, లెటెక్స్ కండోములు కేవలం 0.6శాతం మాత్రమే ఫెయిలయ్యాయి. వాటర్ బేస్డ్ లూబ్రికెంట్‌ను కండోములకు వ్రాయటం ద్వారా సెక్స్ సమయంలో కండోములు పగలకుండా వుంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

**-ఆదెళ్ళ**




కావాలని తనువు తహతహలాడుతుంది.

భార్యాభర్తల కలయిక కన్నా మధురమైంది ఈ ప్రపంచంలో మరొకటి లేదు. అందులో తన్మయత్వం ఉంది! ఎంతో సంతృప్తి ఉంది! ఆనందపు టంచు తాకడం అంటే అది కాదూ!

అదేం చిత్రమో, ప్రతిసారీ ప్రతిరోజూ ఆమె అంతే ఆనందంతో తన స్వంతమవుతూ తనలో లీనమవుతూ ఉంటుంది. ఆమెను దగ్గరికి తీసుకుంటే ప్రేమో, మోహమో తెలీని భావం కలుగుతుంది.

ఒక్కసారి అమ్మలా ప్రేమ చూపుతుంది. బుజ్జగిస్తుంది. ఒకసారి నాన్నలా కోప్పడుతుంది. ఒకసారి చిట్టి చెల్లాయిలా నవ్విస్తుంది. ఆమె తనకోసమే పుట్టినట్లు, తనలోని సగభాగమే ఆమె అనిపిస్తుంది.

తనకయితే ఈ ప్రపంచంలో తన భార్య వేణి ఒక్కతే స్త్రీ. మిగిలినవాళ్ళంతా, స్త్రీ పురుష భేదం లేకుండా మానవులనిపిస్తుంది. కానీ శీనుబాబు, పెదబాబు, ఆడవాళ్ళంతా ఆ ఆనందం ఇచ్చేవాళ్ళే అనుకుంటారు. మనదికాని ఆడది మనకి ఎలా ఆనందం ఇస్తుందో నాకర్థంకాదు.

దూరంగా హీరోహోండాపై శీనుబాబు, పెదబాబు కనబడటంతో నేను గెస్ట్‌హౌస్ వైపుకి పరుగుతీశాను. అమ్మాయిలిద్దరూ చెరోగదిలోకీ వెళ్ళినట్లున్నారు కనబడలేదు. నేను ఫ్లాస్క్ తీసుకుని బండిపైన టీ తేవడానికి బయలుదేరాను. నేను తిరిగివచ్చేటప్పటికి శీనుబాబూ, పెదబాబు వరండాలో కూర్చున్నారు. నేను తెచ్చిన టీ తాగాక అన్నాడు శీనుబాబు.

''రామూ! నువ్వు బండి తీసుకుని పోయి సాయంత్రం ఆరుగంటలకల్లా రా!'' నేను తల ఊగించి హీరోహోండా వేసుకుని ఇంటికిపోయాను. నిద్రపోతున్న వేణి ఎంతందంగా ఉందో! నన్ను చూసి తెగసంబరపడిపోయింది. ఆమెనొక్కసారి పెనవేసుకుని ఆశపడబోయాను. ఆమె ఛాన్సివ్వలేదు. ''రాత్రికి నేనెక్కడికైనా పారిపోతున్నానా! మ్యాట్నీకి పదండి'' అంది.

చేసేదిలేక సరేనన్నాను. వేణి చిన్నపిల్లలా గెంతుతూ తయారయ్యింది. మొగుడితో మోటారు సైకిల్‌మీద సినిమాకి వచ్చినందుకు మురిసిపోతూ కూర్చుంది సినిమా హాల్లో. సినిమా అయినాక వేణిని ఇంట్లో దింపి గెస్ట్‌హౌస్‌కేసి బయలుదేరాను.

నేను వెళ్ళేసరికి శీనుబాబు, పెదబాబు హాల్లో పేకాడుతూ కూర్చున్నారు. శీనుబాబు ''వాళ్లిదర్నీ కార్లో వదిలేసిరా! అంతవరకూ ఇక్కడే ఉంటాం'' అన్నాడు.

నేను తిరిగివెళ్ళేసరికి ఇద్దరూ మందు గ్లాసుల్లో పోసుకుని తాగుతున్నారు, ఎందుకో గట్టిగా పొట్టచెక్కలయ్యేలా నవ్వుతున్నారు. శీనుబాబు మరీ ఖుషీగా ఉన్నాడు. ఆ నవ్వుల మధ్య వాళ్ళమాటలు అర్థం కావడం లేదు.

''రావోయ్! అంతా ఓకే నా'' అన్నాడు పెదబాబు.

''ఓకే సార్'' అంటూ శీనుబాబు దగ్గర కార్పెట్‌పై కూర్చున్నాను.

''ఒరేయ్ రామూ! నీకెప్పుడూ ఇలాంటమ్మాయిలు కావాలనిపించదారా?'' నవ్వుతూ అడిగాడు శీనుబాబు.

''అనిపించదండి'' అన్నాను స్థిరంగా.

''ఎందుకు'' సిగరెట్ తీసి వెలిగిస్తూ అన్నాడు కుతూహలంగా.

''నాభార్య తప్ప ఇంకెవరూ అందుకు పనికిరారు అనిపిస్తుందండీ నాకు''

''భేష్! మంచి లక్షణం. రిస్కే లేదు'' నవ్వాడు పెదబాబు. ఎన్నాళ్లనుంచో అడుగుదామనుకున్నమాట అడిగేశాను. శీనుబాబే మాట ఎత్తాడు కనుక మళ్ళీ ఇలాంటి అవకాశం రాదు. అన్నీ అడిగెయ్యాలని నిర్ణయించుకున్నాను.

''తప్పేముందిరా! మనిషి తన అవసరాలు తాను తీర్చుకుంటాడు. అందులో తప్పేముంది?'' అన్నాడు శీనుబాబు.

''మరి ఆడవాళ్లు కూడా అలా చేస్తే?''అడిగాను.

కొంచెంసేపు ఏం మాట్లాడలేదు. తర్వాత అన్నాడు నవ్వేస్తూ.

''చెయ్యొచ్చు. తప్పులేదు, కాని భగవంతుడు వాళ్లకలాంటి యావ పెట్టలేదు''

''ఒకవేళ భార్య అలాచేస్తే భర్తకి బాధ కలగదా!'' అడిగాను.

''ఇందులో బాధపడవలసింది ఏముంది? నీభార్య ఆకలేసి మరో కంచం లాగిస్తే ఎంతో ఇదీ అంతే'' తేలిగ్గా అన్నాడు.

నేను ఆశ్చర్యంగా చూశాను.

''ఆడవాళ్లైనా, మగవాళ్లైనా ఒకటే న్యాయం'' అన్నాడు మళ్లీ.

''అంతేనంటారా!'' అన్నట్టు మళ్ళీ ప్రశ్నార్థకంగా చూశాను.

అంతేగాక ఇంకేముంటుందన్నట్లు నిర్లక్ష్యంగా చూశాడు. పెదబాబు మా మాటలు వినడంలేదు ఏదో లోకంలో ఉన్నాడు.

నాకు శీనుబాబు చెప్పిన విషయం కొరుకుడు పడలేదు. వాళ్లని ఇంట్లో వదిలి ఇంటికిపోయేసరికి రాత్రి పదయ్యింది. శీనుబాబు ఎంత తేలిగ్గా చెప్పాడు. నిజంగా అలాచేస్తే ఆడవాళ్లని మగవాళ్లు ఏమీ అనరా? అన్న ఆలోచన నన్ను వదల్లేదు.

తెల్లవారేటప్పటికి శీనుబాబు మాటలు శుద్ధ అబద్ధం అని నిర్ధారించుకున్నాను. చిన్నపిల్లవాడు ''చందమామ దగ్గరికి వెళ్దాం నాన్నా'' అంటే ''ఆ! వెళ్ళొద్దాం, దానికేం'' అన్నంత సులువుగా అన్నాడు. అసలు శీనుబాబు నా మాటలు పూర్తిగా వినకుండానే 'ఆ! ఇంకవాళ్లే నోరుముయ్యిరా!' అనకుండా ఇలా అనుంటాడు.

అప్పటినుండి ఆయనన్న మాటలు నిజంకాదని శీనుబాబు చేతే ఒప్పించాలన్న పట్టుదల కలిగింది. కానీ నాకు అవకాశం దొరకొద్దూ! ఆయన దయతో బతికేవాణ్ణి. ఆయనతో వాదనలేమిటిలే అనుకున్నాను. ఆయన నాకు స్నేహితుడే ఏం అనుకోడు అనిపిస్తుంది మళ్ళీ.

రోజులు గడుస్తున్నాయి . శీనుబాబు, పెదబాబుల రాసలీలలు సాగుతూనే ఉన్నాయి యథాతథంగా. నా డ్యూటీ నేను చేసుకుంటున్నాను.

మా మేనమామకి ఒంట్లో బాగోలేదని టెలిగ్రాం వచ్చిందొకరోజు. వేణిని వదిలి ఎలా వెళ్ళాలా అని ఆలోచిస్తుండగా మా బావమరిది ఊరినుంచి వచ్చాడు. నేను వచ్చేవరకూ వాణ్ణే వుండమని చెప్పి వైజాగ్ బయలుదేరాను. ఈ విషయం శీనుబాబుకి కబురు చేయమన్నాను.

మావయ్య ఆరోగ్యం కాస్త కుదుటపడ్డాక నాలుగు రోజులకి తిరిగి వచ్చాను. రాగానే శీనుబాబు దగ్గరకి పరుగుతీశాను. ఇద్దరం కలిసి గెస్‌హౌస్‌కేసి బయలుదేరాం. అక్కడున్న ఫామ్ విషయాలు చూడవలసిన పనుందన్నాడు శీనుబాబు.

కారులో పోతుంటే అడిగాడు సిగరెట్ వెలిగిస్తూ ''నిన్న మీ ఇంటికి వెళ్ళాను. మీ ఇంట్లో ఉన్నతను ఎవర్రా?''

నా తలలో వెంటనే ఒక అయిడియా వచ్చి వెంటనే అమలుచేశాను.

''నాభార్యకు మేనమామ కొడుకండి'' అన్నాను.

''నువ్వు ఊర్లో లేనప్పుడున్నాడే?''


ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

**ముత్యాల సరాలు**

# పొరుగువాడెవరు ?

నిన్నువలె నీ పొరుగు వాడిని ప్రేమిస్తే దైవాజ్ఞలన్నీ నెరవేర్చినట్టేనట. ఎటొచ్చీ చిక్కంతా " పొరుగువాడు" అనేమాటకు నిర్వచనం. ఎవరు పొరుగువాడు? ఇరుగు పొరుగా? నా బంధువా? మిత్రుడా? నా కులస్తుడా ! నా మతస్తుడా? మా వూరివాడా? మా పార్టీవాడా? మా తెలుగు వాడా? మా భారతీయుడా?

పొరుగువాడంటే ఎవడని ప్రశ్నించిన ఒక పండితునికి యేసుక్రీస్తు చెప్పిన జవాబు చదవండి. పామరులకు కూడా అర్థమవాలని ఏది చెప్పినా చిన్నకథలుగా చెప్పేవాడాయన. ఒక ఊరినుండి మరొక ఊరికి వెళ్తున్న యాత్రికుణ్ణి దొంగలు దారుణంగా కొట్టి, ఉన్నదంతా నిలువుదోపిడి చేసి వాడిని దారి ప్రక్కన పడేసి వెళ్లారు. అతడు కొనప్రాణంతో మూలుగుతున్నాడు. తెల్లవారింది. ఒక పెద్ద గురువు అటు వెళ్తూ, ఆ మూలుగు విని, తొలగి వెళ్లిపోయాడు. మరొక మత గురువు కూడా అలాగే వెళ్లిపోయాడు. ఎవరి పనులు వాళ్లవి. మత గురువులు కదా, దేవుడి పనులతో సతమతమవుతూ వుంటారు. దెబ్బతిన్న యాత్రికుడికి సాయం చేయాలంటే దేవుడి పనులు ఆగిపోవూ

ఆ త్రోవను వెళ్లిన మూడవ వ్యక్తి ఒక సామాన్యుడు. తన వాహనం దిగి దెబ్బలు తిన్నవాడి గాయాలకు తన దగ్గరున్న నూనెరాసి, కట్లు కట్టి తనతో ఎక్కించుకుని దగ్గర ఊళ్లోని ఒక సత్రానికి తీసుకు వెళ్లాడు. సత్రం యజమానికి కాస్త డబ్బులిచ్చి, అతడిని చూసుకోమని, డబ్బుగాని తక్కువైతే తిరిగి వచ్చేటప్పుడు ఇస్తానని చెప్పి వెళ్లాడు. ఈ కథ చెప్పిన యేసుక్రీస్తు ఆ పండితుడిని " ఈ ముగ్గురిలో యాత్రికుడి పొరుగువాడెవడో నువ్వే చెప్పు"అన్నాడట. జవాబు మనకు తెల్సిందే.

నిన్ను నీవెలా ప్రేమించుకుంటావో నీ పొరుగు వాడిని కూడా అలా ప్రేమించు నేస్తం. అప్పుడు ప్రపంచం శాంతి బాటలో పయనిస్తుంది. యుద్ధాలు రక్తపాతాలు ఉండవు. అసూయ ద్వేషాలు రావు. కృత్రిమత్వం కుటిలత్వం పోతాయి. ఇలాంటి ప్రేమతత్వాన్ని ప్రబోధించిన యేసు సంపూర్ణ జీవిత చరిత్ర , ఆయన బోధలపై ఆయన శిష్యులు, సమకాలీనులు, విమర్శకులు చేసిన వ్యాఖ్యానాలు ఉన్న 306 పేజీల పుస్తకం పేరు "ప్రేమ, సంతోషం, సమాధానం". మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రస్

**పోస్టుబాక్సు నం. 608, విశాఖపట్నం - 530 013, ఆంధ్రప్రదేశ్**

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

''నేను ఊరికి బయలుదేరుతుంటే వచ్చాడండీ, వాళ్ళిద్దరికీ ఒకరంటే ఒక రికి మహా(ప్రేమండీ. పెళ్ళి కూడా ఖాయం అనుకున్నారంటండీ చిన్నప్పటి నుంచి. కానీ, కట్నం దగ్గర ఏదో మాట వచ్చి పౌరుషపడి నాకిచ్చాడటండీ వాళ్ళ నాన్న''

''మరి అలాంటివాణ్ణి గుమ్మంలోకి ఎందుకు రానిచ్చావ్''

''ఎంతకాదన్నా చుట్టం కదండీ''

'' నీ మొహం! ఏదో బావమరిదీ, మావా అంటే మనవాళ్ళు. ఇలాంటి చుట్టాల్ని తగిలించుకుంటామా? అదీ వాళ్ళిద్దరినే వదిలి నువ్వు ఊరు పోతావా! నీకసలు బుద్ధుందా?'' కోపంగా అన్నాడు.

''వాళ్ళలాంటివాళ్ళు కాదులెండి'' అన్నాను నెమ్మదిగా.

''ఏడిశావ్! నీకోసం నేను రెండుసార్లు మీ ఇంటికి వెళ్ళాను. రెండుసార్లు వాళ్ళు మంచం మీదే కూర్చున్నారు. అతను నీభార్యను తాకుతూ నిలబడ్డాడు కూడాను నీగురించి అడుగుతుంటే''

నేను ఒక నిముషం డైలాగ్ చెప్పడానికి ఆలోచించుకుంటూ ఉన్నాను.

''ఎక్కడో పిచ్చిమాలోకానివిలా ఉన్నావేరా'' అన్నాడు జాలిగా.

''పోనివ్వండి. వాళ్ళకంత మనసుంటే తీర్చుకోనివ్వండి. తప్పేముందండి. మనకాకలేస్తే మరో కంచంలో అన్నం తిన్నట్టే కదండీ'' రోడ్డు వైపు చూస్తూ అన్నాను ఆయనవైపు చూడకుండా.

''కారాపరా వెధవా!'' అరిచినట్టన్నాడు. భయపడి కారాపాను.

''తెలివిలో ఉండే మాట్లాతున్నావా?'' ఆవేశంగా అన్నాడు. నేను మాట్లా డకుండా కారు స్టార్ట్ చేశాను.

''ఈరాత్రి నువ్వు నీభార్యతో ఆనందంగా ఉంటావా?'' అన్నాడు మళ్ళీ.

''ఎప్పట్లానే'' అన్నాను బుద్ధిగా.

''నువ్వసలు మగవాడివేనట్రా'' అన్నాడు చేతిలో సిగరెట్ విసిరేస్తూ.

''ఇప్పుడిప్పుడే పిల్లలొద్దనుకున్నాం. లేకపోతే ఈపాటికి...'' జోగ్గా అన్నాను.

నాజోక్ వినే మూడ్‌లో లేడు శీనుబాబు. సీరియస్‌గా వున్నాడు.

ఫామ్‌హౌస్ దగ్గర ఒక అరగంట వుండి గెస్ట్‌హౌస్‌కి వెళ్ళాం. కారు దిగి హాల్లో సోఫాలో కూలబడ్డాడు శీనుబాబు. నేను తెచ్చిన మందులో సోడా కలు పుతూ కూర్చున్నాను.

''పెదబాబుగారు వస్తారాండీ'' అడిగాను మాటకలుపుతూ.

''నిన్ను చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో తెలీడంలేదురా'' అన్నాడు.

నాకేదో పెద్ద సమస్య వచ్చిపడిపోయినట్టు సతమతమయి ఆలోచిస్తున్న శీనుబాబుని చూస్తుంటే నాకు భలే నవ్వొస్తూంది. కానీ ఆపుకున్నాను. సోఫాకి ఆనుకుని కూర్చున్నాను తీరిగ్గా.

''నీలాంటివాడెవ్వడినీ చూడలేదు నేను. కొన్ని రోజులయ్యాల ఆమెకి అతనిమీదే మనసయ్యి అతనితో వెళ్ళిపోతే ఏం చేస్తావ్?''

''ఎక్కడికి పోతుందండి భర్తనొదిలి?'' అన్నాను ధీమాగా.


''నిన్ను వదిలి పోకపోతే చాలా? ఏం చేసినా ఎలా తిరిగినా ఫర్వా లేదా?''

''ఆడవాళ్లంతా అలా అనుకునే మొగుళ్ళని భరిస్తారు కదండీ''

''అంటే నువ్వు ఆడదాని స్థితికి దిగజారావన్నమాట''

''ఆడా మగా ఒకటే కదండీ. ఒకరె క్కువా, ఒకరు తక్కువా లేదండీ''

''అయితే ఇంతకీ ఏమంటావ్? నీభార్యని నువ్వు వదలనంటావ్?''




''అమ్మగారు మిమ్మల్ని వదిలి వెళ్ళిపొమ్మంటే వెళ్ళిపోతారా? అలాగే నేనూ!'' అన్నాను నెమ్మదిగా.

లాగి లెంపకాయ కొట్టినట్టు అదిరిపడ్డాడు శీనుబాబు. మొహం ఎర్రగా కందిపోయింది. మాట్లాడకుండా ఉండిపోయాడు. నేను మెల్లగా బైటికి పోయి నిలబడ్డాను. అరగంట తర్వాత పిలుపు విని లోపలికి వెళ్ళాను.

''కూర్చో'' అన్నాడు. ''నిన్ను డ్రైవర్‌లాకాక బ్రదర్‌లా చూస్తా(నా. అందుకే నీ సమస్యని నా సమస్యగా భావిస్తున్నాను'' అన్నాడు నిదానంగా.

''మీరనుకుంటున్నారుగానీ నేనదొక సమస్య అనుకోవడం లేదండీ'' అన్నాను వినయంగా. లోపల్లోపల ఈయన బుర్రకి పని పెట్టానే అని నవ్వు కుంటూ.

''అయితే రామూ! మన భార్య మరొకరితో సుఖం పొందింది అను కుంటే కలిగినంత ఏవగింపు, భర్త మరో స్త్రీతో ఉన్నాడని తెలిసినపుడు భార్యకీ కలుగుతుందంటావా?'' భారీ ప్రశ్న వేశాడు.

''ఏం తేడా లేదండీ! కాకపోతే ఆడజన్మనీ, కుటుంబ గౌరవమనీ ఆడ వాళ్ళు సరిపెట్టుకుంటారండీ''

''అలా అసహ్యించుకుంటూనే భర్తకి సుఖం ఇస్తూ ఉంటారా?''

''అవునండీ. లేకపోతే మనం ఏడ్చి చస్తాం కదండీ అందుకనండీ''

''మరైతే వాళ్ళకింక మనతో ఆనందం వుండదంటావా?''

''అసహ్యం వున్నచోట ఆనందం ఎలా వస్తుందండీ?''

''మరి వాళ్లు మనల్ని వద్దని దూరంగా తొయ్యరెందుకు?''

''డబ్బులు తీసుకుని వేశ్యలు అభ్యంతరం చెప్పరు. భర్తమీద జాలితో భార్య అభ్యంతరం చెప్పదు. ఏదో ముక్కు మూసుకుని భరిస్తారు తప్ప మొగు డిమీద ప్రేమతో మాత్రం కాదండోయ్!'' అన్నాను కాస్త హేళనగా.

''సరే పద. ఇంటికి పోదాం'' అన్నాడు ఇక నామాటలు భరించలేనట్టు లేస్తూ. నేను నిశ్శబ్దంగా అన్నీ సర్ది తాళాలు వేసి కారు స్టార్ట్‌చేసి బయలుదే రాను. శీనుబాబు నింటిదగ్గర దింపి ఇంటికి పోయాను.

వేణి ముచ్చటగా మల్లెపూలతోసహా తయారయ్యి నాకోసం ఎదురుచూ స్తోంది. ఆమె ముద్దుమొహం చూడగానే ఆమెమీద నేనల్లిన కథ గుర్తొచ్చి సిగ్గు పడిపోయాను. ప్రేమగా ఆమె పెట్టిన భోజనం తిని ఆమె కౌగిలిలో కరిగిపో యాను. శీనుబాబు కథ మర్చిపోయాను.

మర్నాడు శీనుబాబుని కార్లో మా బట్టల షాప్‌కి తీసుకువెళుతున్నాను. కార్లోంచి బైటికి చూస్తున్నవాడల్లా హఠాత్తుగా అరుస్తున్నట్టుగా అన్నాడు.

''ఒరేయ్ రామూ! నిన్న నువ్వు మీ ఆవిడ గురించి చెప్పిందంతా అబద్ధం కదరా!''

''అవును బాబూ! అతను మా బావమరిదే'' చిన్నగా నవ్వుతూ అన్నాను.

''అమ్మ దొంగ వెధవా! నాకే పాఠాలు చెబుతావ్‌రా!'' వీపుమీద బాంబ్ పడినంత దెబ్బవేసి అన్నాడు ఆప్యాయంగా. వీపు మాడి మంట పుట్టింది నాకు.

ఆ తర్వాత మరెప్పుడూ శీను బాబు ఆ పనిమీద గెస్ట్‌హౌస్‌కి వెళ్ళ లేదు. పెదబాబు మానలేదు. ''ఏమ య్యిందో వెధవకి. సడెన్‌గా మారిపో యాడు. ఒక్కణ్ణే పెట్టల్ని వెతుక్కో లేక చస్తున్నాను'' కంపెనీ లేక పెద బాబు ప్రతిసారీ శీనుబాబును బాగా తిట్టుకుంటున్నాడు. నేను మాత్రం చిన్నగా నవ్వుకుంటుంటాను.

★